# నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎండీ షరీఫ్..

కడప క్రైం, ఏప్రిల్ 30,

ప్రభాతవార్త:



కడప నూతన డీఎస్పీగా ఆదివారం ఎండీ షరీఫ్ బాధ్యతలు చేపట్టారు. గతంలో జిల్లాలో పలు స్టేషన్లలో పని చేసిన ఆయన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన షరీఫ్‌కు పలువురు సీఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 01 మే 2023


## పేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన ఆర్యవైశ్య సభ

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకోవాలనే ఇళ్ళ పట్టాల పంపిణీ నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు తెలిపారు. ఆదివారం స్థానిక మెయిన్ బజార్ లోని గాదం శెట్టి చెంచయ్య, పద్మావతమ్మ కళ్యాణ మండపంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి సందర్భంగా, ఆర్యవైశ్య నిరుపేదలకు దాదాపు 37 మందికి ఒక్కొక్కరికి 1.5 సెంట్ల ఇళ్ల స్థలాలను ఆదివారం ఆర్యవైశ్య సభ తరపున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించాలనే ఉద్దేశ్యంతోనే ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అర్హులైన ఆర్యవైశ్య నిరుపేదలకు ట్రస్ట్ ద్వారా ఇళ్ల పట్టాలు అందించామన్నారు. బుశెట్టి ధనలక్ష్మమ్మ, శ్రీరాములు ట్రస్ట్ ద్వారా 3 ఇళ్ళను నిర్మిస్తామన్నారు. అదేవిధంగా బ్యాంకు లోన్లు, దాతల సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, కార్యదర్శి మేడ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రహ్మణ్యం, వీఆర్వో సివి సురేష్, వంకదారి వీరభద్రయ్య, వల్లంకొండు సత్యనారాయణ, కె.వి చలపతి ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెల్లదొరల తీరును తలపిస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ తీరు..

### - అటకెక్కిన న్యాయం - పోలీసుల్లో కాఠిన్యం - సామాన్యుడికి దక్కని న్యాయం
### - కాసులిస్తేనే కనికరం - పోలీసుల గడప ఎక్కాలంటేనే హడల్
### - ఊరు మధ్యస్థాలే నయం అంటున్న బాధితులు



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఎంతో పవిత్రమైనవి. అందులో ఏ వ్యక్తిని కించపరచకూడదని, ఎవ రినీ చిన్నచూపు చూడవద్దనే చట్టాలలో ఆనాడు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ప్రతిపాదించారు. అయితే వీటికి భిన్నంగా రోజు రోజుకు ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో తెల్లదొరల తీరును పోలీ సులు తలపిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. పోలీసుల ఫ్రెండ్లీ పోలీసింగ్ అటకెక్కింది. పోలీసుల గడప ఎక్కాలంటేనే సామాన్యులు హడలెత్తిపోతున్నారు. ప్రతి సమస్యను కాసులతో ముడి పెడుతు న్నారు. ఒకప్పటి వాతావరణం కనుచూపు మేర కానరావడం లేదు. సామాన్యుడికి న్యాయం జరగడం దేవుడెరుగు. పరుష పదాల తిట్ల పురాణం వెరసి కాసులు అందించడం తప్పడం లేదు. కొందరి నిర్వాకం పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తోంది. బాధితుడికి న్యాయం చేయడం లేదు. సమ న్యాయం ముసుగులో సర్వం దోస్తున్నారు. రాజకీయ, ఆర్థిక అంగబలం ఉంటే కొద్దిపాటి పలకరింపు ఉంటుంది. దిక్కు, మొక్కు లేనివారి గతి అగమ్యగోచరం అవుతోంది. చీటికి మాటికి చీదరింపులతో చితకబాదుతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. పోలీసుల జేబులు నింపుకుంటుంటే సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఏది ఏమైనా చిన్న చిన్న విషయాలకు పోలీసు స్టేష న్‌కు రావాలంటే సామాన్యులు చితికిపోతున్నారు. దీనికి వెరసి గ్రామ మధ్యస్తాలే నయం అంటున్నారని ఆరోపిస్తున్నారు. సమా జంలో ప్రత్యేకంగా పోలీసులకు భయంతో కూడిన ప్రత్యేక గౌరవం ఉంది. వీటిని ఆసరాగా తీసుకొని ఇంటి సమస్యలపై, భార్యభర్తల గొడవలు, ఆస్తి తగాదా, భూ తగాదాలు, చిన్న చిన్న గొడవల కారణంగా పోలీసు స్టేషన్‌కు వచ్చే వారి బలహీనతను అదునుగా తీసుకొని వారిని బెదిరించి కాసుల వేట సాగిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పరపతి, డబ్బులున్న వారికి ఒక గౌర వం, సామాన్యులకు మరొక గౌరం ఉందనే వవిమర్శలూ లేకపోలే దు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, రైల్వేకోడూ రు, చిట్వేలి, పుల్లంపేట పోలీసు స్టేషన్లలో మధ్యస్తల జోరు కొన సాగుతోంది. ఈ స్టేషన్లలో కాసుల వేట శరా మామూలే అయి నప్పటికీ అధికంగా రైల్వేకోడూరులలో పంచాయతీ పర్వం నేటికీ 3 పువ్వులు 6 కాయలుగా విరాజిల్లుతోందని చెప్పవచ్చు. వీటికి భిన్నం గా ఓబులవారిపల్లెలో ప్రతి పనికి కాసులు కురిపించాల్సిందేనని మాట నానుడి సత్యం ఎన్నో వివిధ కారణాలతో అందుబాటులో లేనప్పుడు అక్కడి సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాటగా కొంత మంది యువ కానిస్టేబుళ్లు ఝులుం ప్రదర్శిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఇక్కడ కాసులు లేందే కనికరం లేదనవచ్చు. ఏది ఏమైనా పెద్ద నేరాలు, ఘోరాలు చేస్తేనో లేక ఏదైనా ముఖ్యమైన సమాచారం కోసం వారిని కొట్టడం, తిట్టడం, థర్డ్ డిగ్రీ ప్రయో గించడం జరుగుతోంది. అయితే అన్నింటికన్నా బభిన్నంగా ఇక్కడ ఎంత దండన ఉంటే అంత అమాయకుల నుంచి దండుకోవచ్చని సూత్రాన్ని పాటిస్తూ వారిపై కాఠిన్యమైన చర్యలు తీసుకుంటూ ఎక్కువగా దళితులపై ఝులుం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు లేక పోలేదు. పోలీసులు రౌడీల్లా ప్రవర్తిస్తూ రాజ్యాంగంలో ఉన్న చట్టా లను తుంగలో తొక్కుతున్నారనే విమర్శలున్నాయి. అంతేకాకుండా పలువురు బాధితులు కూడా పోలీసులపై అసహనంతో ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. వై.కోట, గాదెల, బాలిరెడ్డిపల్లె, కొర్లకుంట, మంగంపేట, పున్నాటివారిపల్లె, శివశంకరాపురం తదితర బాధితుల నుం చి వివిధ కారణాలపై పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ బాధితుడు చిన్న గొడవల కారణంగా పోలీసు స్టేషన్‌కు వెళ్తే అక్కడి పోలీసులు, ఒక హోంగార్డు కేసును ప్రోత్సహించి ఓ మహిళ వద్ద నుంచి కేసు పెట్టించి రూ.లక్ష డిమాండ్ చేయగా అందులో బాధితుల నుంచి కొసరి కొసరి రూ.35వేలు బెదిరించి వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా తెల్ల దొరల పాలనను పోలీసుల తీరు తలపిస్తోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా ప్రజలు సంచరించే ప్రదేశాల్లో పోలీసులు రౌడీయిజం ప్రదర్శించి యువకులపై దాడులు చేస్తున్నారనే విమర్శలున్నాయి. రాజకీయ పరపతి, పలుకుబడి, దన బలం ఉన్న వారికి గులాంలుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు న్నాయి. ఇప్పటికైనా ప్రజలతో మమేకమై ప్రజల ధన,మాన ప్రాణాలను కాపాడి రక్షక భటులుగా ఉండాలని స్నేహపూర్వకంగా ఉండేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిదర్శనం కావాలని కోరుతున్నారు. సీఎం జగన్ సామాన్యుల, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటుంటే పోలీసులు మాత్రం వారి జీవితాలతో ఆడుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి కనికరం లేని పోలీసులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# మే డే కొత్త స్ఫూర్తిని రగిలించాలి

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్, ఏప్రిల్ 30ప్రభాతవార్త:



శ్రామికులు, కార్మికులో ్ల మేడే కొత్త స్ఫూర్తిని రగిలించాలని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్మికుల్లో చైతన్యం వెల్లివిరియాలన్నారు. శ్రమ దోపిడిని అరికట్టేందుకు ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం పీడిత జాతికి మహోత్సవమన్నారు. జగన్ ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్ బీమాను అమలు చేస్తోందన్నారు. ఆటో కార్మికులు, టైలర్లు, నాయీబ్రాహ్మణులు, చేనేతలు, రజకులు తదితర దినసరి శ్రామికులకు ఏటా ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తోందన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పారిశుధ్యపు కార్మికులకు వేతనాలు పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టిందన్నారు. జగనన్న తోడు కింద చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపుతోందన్నారు. ఈ సంద ర్భంగా కార్మిక, కర్షక, శ్రమజీవుల లోకానికి శ్రీకాంత్‌రెడ్డి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల జీవితాలలో చెలగాటమాడుతున్న వైసిపి ప్రభుత్వం

### - ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి

రామాపురం, ఏప్రిల్ 30ప్రభాతవార్త:



వైసిపి ప్రభుత్వం అసమర్థపాలనతో పేద ప్రజల జీవితా లతో చెలగాటమాడుతోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్, ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మం డలంలోని బండపల్లి పంచాయతీ పొత్తుకూరుపల్లెలో ఆది వారం సాయంత్రం గ్రామంలో జరిగిన మన రాష్ట్రానికి ఇదే మి కర్మ, కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పొత్తు కూరుపల్లి, మాలపల్లె, హరిజనవాడ గ్రామా లలో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా రైతు వ్యతిరేక కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాయమాటలతో పేదల బ్రతుకులతో ఆడుకోవడమే మాత్రమే తప్ప రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. వైసిపి పరిపాలనలో కరెంట్ ఛార్జీలు పెరిగాయని, కరెంట్ కోతలు మరోక పక్క ఇల్లు కట్టుకునే వారికి ఇసుక ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పూర్తయిన టిడ్కో ఇళ్లకు వైసిపి ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించ కుండా శిథిలావస్థకు చేరుకునే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేతద తరగతి కుటుంబీకుల జీవితాలలో ఆడుకుంటున్నారనిఆరోపించారు. వైసిపి ప్రభుత్వానికి ఎప్పుడెప్పుడు చమరగీతం పాడాలని రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడుకోవాలని ప్రజలందరూ కోరు కుంటున్నారన్నారు. రామాపురం మండలం పొత్తూరుపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, సుబ్బయ్య, వెంకట్రామి రెడ్డి, బసిరెడ్డి 6వ వార్డు నెంబర్ చదిపిరాళ్ల వాణి, వెంకట్రా మిరెడ్డి, రామకృష్ణగౌడ్, పట్టాభి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించి జనులను జాగృతపరిచిన జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 1963 నకు సరియగు శ్రీముఖనామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి నాడు బ్రహ్మంగారు సజీవ సమాధి నిష్ట వహించారు. అప్పటి నుండి ప్రతి యేటా ఆరాధన గురుపూజ మహో త్సవాలు కన్నుల పండువగా వైభవోపేతంగా జరుగుతున్నాయి. బ్రహ్మంగారికి భక్తులు 32 రోజులు, 11 రోజులు మాల ధరించి ఎంతో నిష్టతో ఇతర జిల్లాల నుండి ఆదివారం వైశాఖ శుద్ధ దశమి కావడంతో తమ మాలాదారణను స్వామి వారికి సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే స్వామివారికి అభిషేకాలు, పారాయణం, వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామని, అలాగే భక్తులు క్యూలైన్‌లో రద్దీగా ఉండి ముందుకు సాగక పోవడంతో అక్కడికి వెళ్ళి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ క్యూలైన్‌లో భక్తులను బ్రహ్మంగారి దర్శనానికి వెళ్ళే విధంగా ఏర్పాటు చేయడం జరిగినది. భక్తుల కోసం ఉచిత తీర్థ ప్రసాదాలను ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఏర్పాటుచేసి క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులకు మంచినీటి సదుపాయం, చల్లగా ఉండేందుకు కూలర్లు ఏర్పాటుచేసి భక్తులకు ఎక్కడా ఎటువంటి ఆటంకం కలగకుండా స్వామి వారి గర్భగుడిలో కూడా భక్తులకు దర్శనం జరిగిన వెంటనే అక్కడే ఉండి పర్యవే క్షించారు. అలాగే బ్రహ్మంగారి మఠంలో ప్రతి కులానికి అన్నదాన సత్రాలు ఉం డడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాలను తమదైన రీతిలో నిర్వహించారు. మరి కొందరు భక్తులు టెంట్లు వేసి భోజనా లను, మజ్జిగను, షరబత్ వంటి శీతల పానీయాలను అందజేయడం జరిగినది. ఎక్కడే గానీ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సీఐ నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ విద్యాసాగర్ పోలీసు వారిని ఏర్పాటుచేసి పటిష్ఠ చర్యలు చేపట్టారు.



# వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు

### తెల్లవారుజాము నుండే వాసవీ మాతను దర్శించుకున్న భక్తులు
### 102 మంది ఉభయదాతలతో వాసవీ మాతకు అభిషేకం



ప్రత్యేక అలంకారంలో వాసవీ అమ్మవారు. మాట్లాడుతున్న ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు.

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు సుబ్బనరసయ్య, సుబ్రమణ్యంల మంత్రోచ్చరణల మధ్య తెల్ల వారుజామునే వాసవీ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించారు. అనం తరం శాశ్వత ఉభయదారులతో పాటు 15 వేల రూపాయలు అమ్మవారిశాల అభివృద్ధికి సహకరించిన 102 మంది శాశ్వత ఉభయదాతలతోకలిసి అమ్మవారికి వివిధ రకాల ద్రవ్యాలతో విశేషమైనటువంటి అభిషేకం కార్యక్రమాన్ని కన్నుల పండు వగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తాదులం దరూ వాసవీ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగానే చేపట్టడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ వాసవీ అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం సాయంకాలం వాసవీ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమంతో పాటు అమ్మవారి గుడి ఉత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేక బ్యాం డు మేళతాళాల మధ్య విశేష భక్తుల మధ్య వైభవంగా నిర్వ హించారు.

**అన్నదాన కార్యక్రమం :** వాసవీ అమ్మవారి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో విద్యారణ్య జూనియర్ కళాశాల 1990-92 బ్యాచ్‌కు చెందిన అమర జనార్ధన్, పత్తి రాఘవేంద్ర, బచ్చు సురేష్ బాబు, పత్తి రామకృష్ణ, జొన్నలగడ్డ శ్రీధర్, గొల్లమందల వేణు, పబ్బతి హజరత్, పి.మధుసూదన్, దేవతి సురేంద్ర, చీతిరాల నాగరాజ, పత్తి మురళీ మోహన్, బెస్తవేముల సు బ్బారావు, కొలపర్తి వెంకటకృష్ణ, వై.వెంకట సుబ్బయ్య, గొడ్ల కుంట రాచయ్య గుప్తా, పెసల వెంకటేశ్వర్లు వారి సహకా రంతో ప్రజలకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ విత రణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం వైస్ ప్రెసిడెంట్ మునగా చలమ య్య, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, రాచపూడి సాయికృష్ణ, జా యింట్ సెక్రటరీలు వైభవ్ ప్రసాద్, సగళా సురేష్ బాబు, ట్రె జరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురా లు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు గుబ్బా వెం కట సుబ్బయ్య, పైడిమర్రి సుదర్శన్, సుబ్బరాజ, ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సం ఘం, వాసవీ, వనిత క్లబ్, ఆవోపా కమిటీ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఆవోపా కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ :** శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి సందర్భంగా ఆవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, సెక్రటరి జొన్నలగడ్డ శ్రీధర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బచ్చు సురేష్ బాబుతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు మరియు పలువురు ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మజ్జిగ వితరణ చేస్తున్న ఆవోపా కమిటీ సభ్యులు, అన్నదానం నిర్వహిస్తున్న విద్యారణ్య పాఠశాల పూర్వ విద్యార్థులు.

# సన్‌షైన్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఎమ్మె ల్యే నవాజ్‌బాషా అన్నారు. ఆదివారం సిటిఎంరోడ్డు జిఆర్‌టి జ్యువెలరీస్ పక్క డాక్టర్ ఎస్ఎండి ఫహీమ్‌నవాజ్ నూత నంగా నిర్మించిన సన్‌షైన్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే నవాజ్ బాషా ప్రారంభించారు. మదనపల్లెలో కార్పోరేట్ స్థాయి వైద్యసవేలు అందించేందుకు అత్యున్నత ప్రమాణాలతో, ఆధునిక వైద్యసదుపాయాలతో సన్‌షైన్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంపై వైద్యులు డాక్టర్ ఫహీమ్‌నవాజ్, పి.సాజిదా బేగంలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్ షైన్ డాక్టర్ ఫహీమ్‌నవాజ్ మాట్లాడుతూ పట్టణంలో పదే ళ్ళుగా స్త్రీ ప్రసూతి వైద్యసవేలు, ఎండోస్కాపిక్, ల్యాప్రోస్కో పిక్ సర్జన్‌గా సేవలు అందిస్తున్నామని, ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నూతన సొంత భవనంలోకి అసుపత్రిని మార్చినట్లు తెలిపారు. సన్ షైన్ ఆసుపత్రిలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ, బిపి, షుగర్, కోత రం ధ్రాలు లేకుండా గర్భాశయ ఆపరేషన్ గ్యాస్ట్రబుల్, ల్యాప్రోస్కోఫిక్ ఆపరేషన్లు మొలలు, ఫైల్స్, ఫిజర్ ఫిస్టులా తదితర వ్యాధులకు ఉత్తమ వైద్యసేవలు అందిస్తామన్నారు. మదనపల్లె డిఎస్పి కేశప్ప ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఫహీమ్‌నవాజ్, పి.సాజిదాబేగంలకు ఈ కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ ఛైర్మెన్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కడప ఫాతిమా మెడికల్‌కళాశాల హెడ్‌ఆఫ్‌ది డిపార్ట్‌మెంటు డాక్టర్ ఎస్ఎండి అబ్దుల్ రజాక్ నాయకులు పాల్గొన్నారు

# మీసేవా సర్వీసులకు చెక్ పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**నాడు ఒక వెలుగు వెలిగిన మీసేవా నేడు నిర్మాష్యంగా ఉన్నాయి**

**సర్వీసులన్ని సచివాలయంలోకి మార్పులు**

**మీసేవా ద్వారా ఆన్‌లైన్ చేస్తే ప్రభుత్వ పథకాల నిలుపుదల**

**సచివాలయంలోనే ఆన్‌లైన్ చేసుకోవాలని ప్రజలను ఒత్తిడి చేస్తున్న వాలంటీర్‌లు**

**గందరగోళంలో మీసేవా సర్వీసులు ద్వార ఉపాది పొందినవారి పరిస్థితి**

నందలూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఒక్క వెలుగు వెలిగిన మీసేవా సర్వీసులు. నేడు సర్వీసులు లేక నిర్మానుష్యంగా మారాయి. ఎంతోమం దికి ఉపాది కల్పించిన మీసేవా కేంద్రాలు నేడు మూసివేసే పరిస్థితిలో ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం లేకపోలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సచివాలయాలే అన్నీ మీసేవా నడిపేవారు అంటున్నారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి నుంచి ఆన్‌లైన్ సర్వీసులు అందిస్తున్న మాపై కక్ష్య సాధింపు చేసేందుకే సచివాలయా ల్లోకి సర్వీసులు మళ్లించడం జరిగిందని వారు ఆరోపిస్తు న్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి 4 లక్షలు ఉద్యోగాలు కల్పించామని చెప్పిన ఆయన రాష్ట్రంలో ఉండే మీసేవా కేం ద్రాల ఉపాదిని పూర్తిగా నిర్వీర్యం చేసి మాకు ఉపాదిని లేకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు. సచివాలయాల్లోనే కులద్రవీకరణ, ఆదాయ రాబడి, ఫ్యామిలిమెంబర్ వంటివి ఆన్‌లైన్ చేసుకోవాలని వాలంటీర్లద్వారా ప్రజలపై ఒత్తిడ తీసుకురావడం, సచివాలయంలో చేసుకుంటేనే రాష్ట్ర ప్రభు త్వం అందజేసే పథకాలు వస్తాయని ఖరాఖండిగా చెబు తుండడం దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఎన్నో సంవత్స రాల నుండి మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అ న్ని ఆన్‌లైన్ సర్వీసులను అందిస్తున్న మాపై ఈ విధమైన కక్ష్యసాధింపు చర్య ఎంతవరకు సమంజసం అని వారు అం టున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ఉపాదిని తీసివేసి కొత్తవారికి ఉపాది కల్పించడం, దానిని ఎంతగానో ప్రచారం మాధ్యమాల్లో పంపిస్తుండడం ఏమిటని మీసేవా కేంద్రాల యాజమాన్యాలు అంటున్నారు. మొదట్లో మీసేవా సర్వీసుల కు ఎటువంటి ఆటంకం కలగకుండా వారి ఉపాదికి కలగకుం డా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు ఆ హామీని గాలికి వదిలేసి మా ఉపాదికి గండికొట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేము మీ సేవా కేంద్రాల ద్వారా జీవనం సాగిస్తున్నామని, మాకు మీసేవా కేంద్రాల ఉపాధి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా పరిస్థితి ఆలోచించి సరైన న్యాయం చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఒకరికి ఉపాధి చూపి మరొకరి ఉపాది లేకుండా చేయడం చాలా బాధ కలిగించే అంశమని ఈ విషయాన్ని మరోసారి ఆలోచించాలని మీసేవా కేంద్రాల యజమాలను కోరుతున్నారు.

## శాంతిభద్రతలను కాపాడడానికి కృషి చేస్తా : డిఎస్పీ యం.డి. షరీఫ్

### ఉపముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎస్పీ



కడప, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఆదివారం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యా దపూర్వకంగా ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా ను కలిశారు.ఈ సంద ర్భంగా నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన షరీఫ్ కు ఆయన శుభాకాంక్షలు ఆయ న తెలిపారు.

# నిరుద్యోగులకు స్వయం ఉపాధి వరం : ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష

కడప, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, దీన్ దయాల్ అంథోదయ యోజన - నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ ఆధ్వర్యంలో యస్.యస్. సొల్యూషన్స్ ట్రైనింగ్ సెంటర్, కడప వారి ద్వారా బ్యూటిషియన్ కోర్స్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపముఖ్యమంత్రి యస్.బి అంజత్ బాషా, ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) యం.డి.వి. విజయలక్ష్మి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక హరిత హెూటల్ నందు ఆదివారం జరిగింది. ఉపముఖ్యమంత్రి యస్.బి అంజత్ బాషా మా ట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు, మహిళలు అభివృద్ధి చెందాలని రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు మరెన్నో శిక్షణ కార్యక్రమాలు కల్పించడం జరు గుతుంది. ఇందులో భాగంగా మెప్మా, యస్.యస్. సొల్యూషన్స్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా దాదాపు 52 మంది శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్టిఫికెట్ పొందిన మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారికి స్వయం ఉపా ధి కల్పించాలని, కార్పొరేట్ సంస్థలతో మాట్లాడి మెరుగైన ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి మెప్మా అధికారులకు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా,స్టేట్ మిషన్ మేనేజర్ ఆదినారాయణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ రెడ్డి, మె ప్మా డిపియం టి.నాగరాజు, ఎస్ఎస్ సొల్యూషన్స్ యం.డి. బి.శృతి సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యతతో మెలగాలి : మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

కార్మిక, కర్షకులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్మిక, కర్షకుల సేవలే లేకపోతే... ప్రపంచం స్తంభించిపోతుందని ఒక్క పని కూడా ముందుకు సాగదని వారిని కీర్తించేందుకూ, వారి సేవల్ని గుర్తించి శు భాకాంక్షలు చెప్పేందుకు ఉన్న అద్భుత అవకాశంగా మే డే అని ఆయన అన్నారు. ఈ ప్రపంచంలో కష్టపడే ప్రతివారూ కార్మికులే. శ్రమించే ప్రతివారూ శ్రామికులే అని అందరూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటారని. వీరిలో కార్మిక, కర్షకుల శ్రమకు విలువకట్టలే మన్నారు. చాలా మంది తినీ తినక పనిచేస్తుంటారని. మజ్జిగ నీళ్లతో కడుపు నింపేసుకునే కార్మికులు కూడా మన దేశంలో ఇంకా ఎందరో ఉన్నారని విపరీతంగా పెరిగిన ధరలతో వారు కడుపునిండా తినలేని పరిస్థితి ఏర్పడిందని వారి కోసం ఎన్నో చట్టాలున్నా అవి అమలు మాత్రం అంతం తమాత్రమే అన్నారు. కార్మిక, కర్షకుల శ్రమను దోచుకుంటున్నారని ఇకనైనా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసి వారి కష్టాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు.

# చంద్రబాబుతో పవన్ బేటీ అయితే ఉలుకెందుకు

జనసేన నాయకులు గంగారపు రాందాస్‌చౌదరి

మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



జనసేన అధినేత పవన్‌కళ్యాన్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బేటీ అయితే ఇతర పార్టీ నాయకులకు ఉలుకెందుకు అంటూ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి ఎద్దేవా చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాన్ ప్రస్తుత రాజకీయాలకు అసలు సిసలైన వేటగాడని వేట మొదలైతే పవన్ పవర్ ఏమిటో తెలుస్తుందన్నారు. పవన్‌కళ్యాన్, చంద్రబాబు బేటీపై వైసిపి నాయకులుకు నిద్ర లేకుండా చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు మార్పును కోరుతున్నారని, ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. 2024ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం ఓటమి చెందడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు జగదీష్, సనావుల్లా, గ్రానైట్‌బాబు, రెడ్డమ్మ, శంకరా, లక్ష్మీపతి, చిరు, జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఇంటర్ విద్యార్థులకు రెమిడి తరగతులు

మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

ఇంటర్‌మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో పెయిల్ అయిన విద్యార్థులకు సోమవారం నుంచి రెమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ బాలక్రిష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ తరగతులు జరుగుతాయన్నారు. పెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 24లోపు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు.

## గ్రంధాలయంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరం

మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

రెడ్డప్పనాయుడు కాలనీలోని శాఖా గ్రందాలయంలో ఈనెల 8నుంచి ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారిణి వసంత తెలిపారు. ఉదయం 8నుంచి 12గంటల వరకు ఉచిత శిబిరం జరుగుతుందన్నారు. 6నుంచి 10వరతగతి చదువుతున్న విద్యార్థులకు యోగా, మెడిటేషన్, స్పోకన్ ఇంగ్లీష్, ఇతర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. క్యాంపులో చేరేవారు 9441527822 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అలరించిన భక్తి గీతాల ఆలాపన

మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

పట్టణంలోని సొసైటి కాలనీ రామాలయంలో ఆదివారం భక్తి గీతాల ఆలాపన అలరించింది. మన సంస్కృతి కళాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు కళాకారులు 108 భక్తిగీతాలు ఆలపించారు. కళాసంస్థ అధ్యక్షులు రెడ్డప్ప మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని ప్రజలు శ్రమకై జీవన సౌందర్యాన్ని పొందుతూ పాడుతున్న పాటలు రోజు రోజుకు కనుమరుగు అవుతున్నాయన్నారు. మనకళలు అంతరించిపోకుండా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 14చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గౌరవ అధ్యక్షులు గంగిరెడ్డి, వేమనారాయణ, పోతబోలు రెడ్డప్ప, రామాలయకమటీ సభ్యులు క్రిష్ణారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింహావాహనంపై విహరించిన వేంకటేశ్వరస్వామి

మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారు సింహవాహనంపై విహరించారు. ఉదయం అర్చకులు గోవర్థన్‌బట్టార్ అభిషేకలు, హోమాలు నిర్వహించారు. భక్తులు గోవిందనామస్మరణలతో స్వామిని పురవీధుల్లో విహరించారు. ఉభయదారులుగా దిగవకమ్మపల్లె భక్తులు వ్యవహరించారు. సాయంత్రం హనుమంతువాహనంపై స్వామిని ఊరేగించారు.

## నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విజయభేరి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్‌లో మొత్తం 320 పథకాలతో పాటు ఆల్ ఇండియా స్తాయిలో 1,3,4,5 బహుమతులు గెలుచుకొని చరిత్ర సృష్టించారని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయాధికారి శివశంకర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి లాస్యశ్రీ, తృతీయ బహుమతి హనీష్, 4వ బహుమతులు సుమంత్, పూర్ణ, శేఖర్, 5వ బహుమతులను మౌనిక్, పూర్ణ,శేఖర్లకు అందజేశారు. పాఠశాల ఏజిఏం డాక్టర్ ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ తరహా వియం ఒక్క శ్రీ చైతన్యకే సాధ్యమని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెక్నోవల్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల అకుంటిత దీక్ష యాజమాన్యం సహాయ సహకారాలు ఇందుకు కారణమని తెలిపారు. ఈకార్యక్రమంలో సి.బ్యాచ్ నూర్, డీన్ బోగేష్, ప్రైమరీ కోఆర్డినేటర్ శివకుమారి, షమీమ్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## చైతన్య టెక్నోస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ దినోత్సవం

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



పట్టణంలోని మల్లికార్జున సర్కిల్ నందుగల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఆదివారం గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు ప్రిన్సిపాల్ రాటకొండ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకుల్లో యుకేజి విద్యార్థిని విద్యార్థులను ప్రైమరీ తరగతులకు ప్రమోట్ చేస్తూ గ్రాడ్యుయేషన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏజిఎం ఎ.శ్రీనివాసులు పాల్గొని పిల్లలకు ప్రసంశాపత్రాలు, మెడల్స్‌ను బహూకరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్స్ ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి, బ్రాంచ్-2 ప్రిన్సిపాల్ శ్రీధర్,ఆరోగ్యవరం జనరల్ ఫిజిషియన్ డాక్టర్ కృప, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్ సిద్దిబా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జమ్మలమడుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు నేటి కొండాపురం మండల విద్యాశాఖాధికారి ఓబులేసు మాట్లాడుతూ ఎవరు ఏ స్థాయిలో ఉన్నా అందరూ ఒకరినొకరు పలకరించుకుంటూ కష్టసుఖాలలో పాలు పంచుకోవాలన్నారు. ఈ పూర్వ విద్యార్థుల కలయిక కోసం కడప, కర్నూలు, అనంతపురంతో పాటు ఇతర జిల్లాల నుంచి నాటి విద్యార్థులు చేరుకుని సుమారు 70 మంది సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కేవీ రమణ (లెక్చరర్), డి.బి.గుర్రప్ప జిల్లా పారామెడికల్ అధికారి, శింగరయ్య టీచర్, రామ్మోహన్, వెంకటరామిరెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ కేసులో నిందితుడి అరెస్టు

సులోచనసహా 13మంది పరారీలో

నిందితులు గాలింపు కోసం బృందాల ఏర్పాటు

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

చీటింగ్ కేసులో ఓ నిందుతున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తాలూకా ఎస్ఐ చంద్రశేఖర్ చెప్పారు. ఈకేసులో మరో 13మంది పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితురాలు కట్టా సులోచన, ఈమె అనుచరులు ముగ్గురి సబ్‌రిజిష్ట్రార్లు, డాక్యుమెంటు రైటర్లు సాక్షులతో కలిపి మొత్తం 14మందిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఇందులో ఏ2 ముద్దాయిని ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు చెందిన కట్టా సులోచన మార్పూరి సుబ్బయ్యగారివీధికి చెందిన వెంకటేష్ నాయుడుకు రూరల్ మండలంలోని పొన్నూటిపాలెం పంచాయతీ భువనేశ్వరీనగర్‌లో సర్వేనెంబర్ 429/10లో 2.20 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని సప్తగిరినగర్‌కు చెందిన గోపినాయుడు భార్య సునీతకు విక్రయించారు. అయితే సులోచన ఆమె అనుచరులు మేకల చెరువు గోవిందు, పూరానందచౌదరి నారాయణరెడ్డి, వెంకటరమణలు కలసి ఏడాది క్రితం పులివెందుల ఎస్ఆర్‌ఓ ఎస్.నాసీర్ మదనపల్లె ఎస్ఆర్‌ఓ హేమంతరాజులు, పాకాల ఎస్ఆర్‌ఓ లక్ష్మీనారాయణతో కలసి పోర్జరీ సంతకాలతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమి జనరల్ పవర్ ఆఫ్ పట్టాను తారుమారు చేసి ఆ భూమిని సులోచన పేరుమీద రిజిస్ట్రేషన్ చేశారు. ఈమె ఈ ఏడాది జనవరిలో భూమిని తిరుపతికి చెందిన సుబ్రమణ్యం నాయుడుకు విక్రయించింది. అయితే డాక్యుమెంట్లుతో తన పేరుమీద ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని ఇతరులకు అమ్మినట్లు సులోచనపై సునీత ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించింది. దీనపై స్పందించిన కోర్టు బాద్యులపై కేసులు పెట్టాలని తాలూకా పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కట్టా సులోచన,ఈమె అనుచరులతో కలపి 14మందిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా పేర్కొంటున్న మేకలచెరువు గోవిందును ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు. అలాగే మరో 13మంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను త్వరలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. నిందితులను గాలింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ మహిళ తిరుపతి రుయాలో మృతి చెందింది. కర్నాటక రాష్ట్రం బాగేపల్లెకు చెందిన వెంకటరమణ నాగమ్మ దంపతులు కొంతకాలం కిందట ఉపాధి నిమిత్తం మదనపనల్లె మండలం మొలకలదిన్నెక్రాస్‌కు వలసొచ్చారు. అక్కడ ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కూలిపనులతో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపత్యంలో ఈనెల 24న మదనపల్లెలో పనులు ముగించుకొని ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తుండగా దారిలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటరమణ అక్కడిక్కడే మృతి చెందగా నాగమ్మ తీవ్రంగా గాయపడిన విషమ పరిస్తితికి చేరుకుంది. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు బాధితురాలి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ నాగమ్మ పరిస్తితి విషమంగా మారడంతో మృతి చెందింది. ఈ ఘటనతో బాధిత కుటుంబంలో విషాదం అలుముకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ తెలిపారు.

## వైభవంగా శ్రీ కన్యకాపరమేశ్వరి జయంతి

రామసముద్రం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బజారువీధిలో వెలసియున్న శ్రీమాతా వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా భక్తి శ్రద్దలతో ఆశర్య వైశ్యులు పూజలు నిర్వహించారు. వాసవి జయంతి సందర్భంగా రామసముద్రంలోని వాసవిజయంతి సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేశారు. అభిషేకాలు, అచ్చనలు, కుంకుమార్చనలు, హోమాలుప్రత్యేకంగా చేశారు. రాత్రి వైభవంగా అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల సంఘం నాయకలు, మహిళలు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్, పిడుగుపాటుతో చనిపోయిన వారికి ప్రభుత్వ ఆర్థికసాయం

పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



కలికిరి మండల కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు ఇటీవల యాక్సిడెంట్‌లో చనిపోయిన ఫాజులుల్ల, పిడిగుపాటులో చనిపోయిన జహింగీర్‌ల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సహాయం తరపున ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, వేంపల్లె బావాజీ ల ఆధ్వర్యంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చొరవతో అతి తక్కువ సమయంలో కలెక్టరు తరపున నయుమ్‌కు రూ.లక్ష, అనీషాకు రూ.లక్ష ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి చేతులు మీదుగా అందించారు.

## నిత్య అన్నదాన కార్యక్రమానికి లక్ష విరాళం



కేవి.పల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సాయి నారాయణ సేవాట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న నిత్యఅన్నదాన పథకానికి ఆదివారం రూ.లక్ష అందజేశారు. ఆదివారం సాయంత్రం శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డిగారికి కేవి.పల్లె మండలం నూతనకాలువ పంచాయతీ ముప్పిరెడ్డిగారిపల్లెకు చెందిన ముప్పిరెడ్డి సుబ్బారెడ్డి(కోర్టు సుబ్బారెడ్డి) నూతనకాలువకు సంబంధించిన వంకిరెడ్డి ఎర్రంరెడ్డి రూ.లక్ష అందజేశారు.

# కోర్టులో ఉన్న ముస్లిం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామనడం అర్థరహితం

జమ్మలమడుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:



ముస్లిం రిజర్వేషన్ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉండగా అమిత్‌షా రద్దు చేస్తామనడం అర్థరహితమని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ అన్నారు. ఎన్నికల సమయంలో ముస్లింపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా భారతీయ జనతా పార్టీ రాజకీయ లబ్ధి కోసం ప్రాకులాడం దేశ ప్రజలందరికీ తెలుసునన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముస్లింలకు బీసీ(ఈ) నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేసి ఆ ఫలాలను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అందజేస్తామన్న అమిత్‌షా ఆయా వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే అగ్రవర్ణ పేదల కోసం రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్లు కల్పించినట్లే మరోసారి రాజ్యాంగ సవరణ చేసి జాతీయ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ శాతం పెంచి బీసీలకు 50 శాతం విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లతో పాటు చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు కల్పించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు రద్దు చేస్తున్నామని ఎన్నికల జిమ్మిక్కులు ప్రదర్శించి తీరా సుప్రీంకోర్టులో జరిగిన వాయిదాలలో రద్దు ప్రక్రియ ఇంకా ప్రారంభించలేదని కర్ణాటక ప్రభుత్వం తరుపున న్యాయవాది వాదించి తదుపరి వాయిదాకు పూర్తి సమాచారాన్ని అందజేస్తామని కోరటం దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు. అమిత్‌షా ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రకటనపై మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరు విప్పకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు పల్లా లక్ష్మీ నారాయణ, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ద్రౌపతి స్వయంవరం



రామాపురం, ఏప్రిల్ 30ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రామాపురంలో మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం 8వ రోజు పగలు ద్రౌపతి స్వయంవరం కార్యక్రమాన్ని హరిదాసు తిరుపతి వాస్తువులు డిఎంకె. సీతాలక్ష్మి ఆధ్వర్యంలో హరికథ ప్రజలకు అర్థమయ్యే రీతిలో గానం చేయడం అందరిని ఆకట్టుకుంది. రాత్రి ద్రౌపతి స్వయంవరం డ్రామా రూపంలో లక్కిరెడ్డిపల్లి మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర నాట్య కలమండలి మల్లినాయుడు వారిచే డ్రామా ప్రదర్శించి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మహాభారత యజ్ఞం కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లి, రాయచోటి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి హరికథను వీక్షించారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం, దిన్నపాడు గ్రామం నరసింహరాజుగారిపల్లికు చెరందిన సోలరాజు ధర్మరాజు మహాభారతానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహాభారత యజ్ఞం కమిటీ సభ్యులు రమేష్‌రెడ్డి, జనార్థన్ రెడ్డి, మాసన వెంకటరమణ, నాగభూషణ్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎ. పెద్దరెడ్డి, నాగబసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా వాసవిమాత జన్మదిన వేడుకలు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



స్థానిక అమ్మవారిశాలలో వాసవిమాత జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయ అర్చకులు సుబ్బుస్వామి, కుమారుడు నరసింహస్వామిలు ప్రత్యేక పూజలు ప్రారంభించారు. అభిషేకాలు అనంతరం అమ్మవారిని పుష్పాలతో, నగలుతో అలంకరించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సోదరులు అమ్మవారి జన్మదిన వేడుకల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పాతబస్టాండులోని జమ్మిచెట్టు వద్ద కూడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన టిడిపి నాయకులు



పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 30ప్రభాతవార్త:

బి.కోడూరు మండలంలోని అమ్మవారిపేట గ్రామంలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనాయకుడు రితీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపి సిఎం రమేష్ గ్రాండ్‌లో మంజూరైన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి కావడం జరిగింది. నియోజకవర్గంలో దాదాపు 20 ప్లాంట్లు మంజూరు కావడంతో వాటన్నింటిని ప్రారంభించేందుకు ఎంపి సిఎం రమేష్ రావాల్సి ఉంది కానీ ఆ గ్రామంలో సీతారాముల కళ్యాణం ఉండడంతో ప్రోటోకాల్ ప్రకారం సర్పంచ్ ప్రారంభించాలని ఆదేశాలు రావడంతో ఆదివారం సర్పంచ్ జక్కుల ప్రభావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణారెడ్డి, టిడిపి నాయకులు చాటకొండూ మద్దెయ్య, ఎ ర్ర కేశవయ్య, రామస్వామి, జడ్పీటిసి కాండస్టెంట్ అభ్యర్థి గొడి రమణరెడ్డి, పవన్, బాలయ్య, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో మైనారిటీలకు మొండి చెయ్యి

మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్

వాల్మీకిపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

గత చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ముస్లీం మైనారిటీలకు మొండిచేయి చూపారని వైసీపీ మైనారిటీ నేత అబ్దుల్ కలీమ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో మైనారిటీలకు తీరని అన్యాయం చేశారని, మైనారిటీ మంత్రి లేకుండా నాలుగున్నర ఏళ్లపాటు పాలన సాగించడం గమనార్హం అన్నారు. 2014 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పీలేరు నియోజకవర్గంలో మాత్రమే టీడీపీ మైనారిటీ అభ్యర్థికి టికెట్ ఇచ్చిందని టీడీపీ అధికారంలోకి వచ్చాక అక్కడ పోటీచేసి ఓటమి చెందిన ఏకైక మైనారిటీ అభ్యర్థి డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్‌ను నామినేటెడ్ పదవి ద్వారా మైనారిటీలకు భరోసా కల్పించకుండా ఆయనను నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పదవి నుంచి కూడా తొలగించి ముస్లీం మైనారిటీలను చంద్రబాబు నాయుడు అవమానించారన్నారు. అంతేకాదు దుల్హన్ పథకానికి మంగళం పాడింది. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వమేనని ముస్లీంల విదేశీ విద్యా పథకాన్ని కూడా గత తెదేపా పాలనలో నిలిపివేయడం గమనార్హమన్నారు. అయితే తెదేపా నేతలు చంద్రబాబునాయుడు, లోకేష్ మొదలుకొని క్షేత్రస్థాయి నాయకుల వరకు దుల్హన్, విదేశీ విద్యా పథకాల విషయంలో వైసీపీ ప్రభుత్వంపై నిందలు వేయడం ఆకాశాన్ని ఉమ్మిన చందంగా ఉందన్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీని దూషించిన చంద్రబాబునాయుడు నేడు ఆయనతో స్నేహబంధం కోసం పొగడ్తలు వర్షం కురిపిస్తుండటం ముస్లీం మైనారిటీలు గమనించాలన్నారు. ఎన్నికకో రంగు మార్చే చంద్రబాబును చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతోందన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో మైనారిటీల అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చి నలుగురిని గెలిపించుకుందని ఓటమిపాలైన హిందూపురం అభ్యర్థికి ఎమ్మెల్సీ ని చేసి మైనారిటీల అభ్యున్నతి పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. అలాగే మైనారిటీలకు అత్యున్నతమైన ఉప ముఖ్యమంత్రి పదవిని, శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవిని ఇచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గౌరవించారన్నారు. నలుగురిని ఎమ్మెల్సీలు, 2 మంది రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ల ఛైర్మన్లు , ముగ్గురిని ప్రభుత్వ సలహాదారులు, సమాచార హక్కు చట్టం చీఫ్ ఛైర్మన్‌గా మైనారిటీలను నియమించి మైనారిటీలను గౌరవించిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతో షాదీముబారక్ పథకాన్ని విదేశీ విద్య పథకాన్ని వైసీపీ ప్రభుత్వం పునరుద్దరించిందన్నారు. అంతేకాక బడ్జెట్‌లో రూ.22వేల కోట్లు కేటాయించి రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కసిచేస్తున్నట్లు తెలిపారు. పక్కా ఇళ్ల మంజూరు ఇతర సంక్షేమ పథకాలలోను మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత కల్పించడం జరుగుతోందని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మసీదులు, ఈద్గాలు, దర్గాలు,మదరసాలు ఇతర ధార్మిక సంస్థ అభివద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి మైనారిటీల సామాజిక అభివద్ధికి కషిచేసినట్లు తెలిపారు. పీలేరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మైనారిటీల పక్షపాతి అని కొనియాడారు. నియోజకవర్గంలోని మైనారిటీల ఓట్లతో ఎమ్మెల్యే అయి సీఎం అయిన కిరణ్ కుమార్‌రెడ్డి బీజేపీలో చేరడం ఈనియోజకవర్గ టీడీపీకి ఆయన సొంత తమ్ముడే ప్రాతినిథ్యం వహిస్తుండడాన్ని మైనారిటీలను గమనించాలని, మైనారిటీ వ్యతిరేక భావాజాలాన్ని కలిగిన వారికి రాబోయే ఎన్నికల్లో బుద్దిచెప్పాలన్నారు.మైనారిటీల సర్వతోముఖాభివద్ధి కోసం పరితపిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే మైనారిటీలు ఉంటారని రానున్న ఎన్నికల్లోను వైసీపీకి అండగా నిలుస్తారని పేర్కొన్నారు.

# ఘర్షణలో 7 మందిపై కేసు నమోదు

బద్వేలు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



పట్టణంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలో 7 మందిపై బద్వేలు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ తెలిపారు. వివరాల మేరకు పట్టణంలో షారూఖ్, హబీబ్ అనే ఇద్దరు వ్యక్తుల మధ్య కుటుంబ సమస్యలు తలెత్తడంతో మొదటగా షారూఖ్ అనే వ్యక్తి కొంత మంది వ్యక్తుల సహకారంతో హబీబ్‌పై దాడి చేయడం జరిగింది. వెంటనే హబీబ్ కూడా మరుసటి రోజు కనపడడంతో తన వర్గాన్ని తీసుకొని షారూక్ కోసం వెతుకుతూ లాడ్జీలో ఉన్న వారిపై దాడి చేయడం జరిగింది. ఇరు వర్గాలు దాడులు చేసుకొని గొడవపడ్డారు. దీంతో రెండు వర్గాల ఫిర్యాదు మేరకు బద్వేలు పోలీసులు 16 మందిపై కేసు నమోదు చేశారు. ఆదివారం ఇరు వర్గాలలోని 7 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.

## వాసవీ మాత జయంతి సందర్భంగా మజ్జిగ వితరణ

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి సందర్భంగా ఆదివారం సగళా సుబ్బరత్నమ్మ కుమారులు గోవిందుస్వామి, వెంకట సుబ్బరాజ, సురేష్ బాబు, వారి తండ్రి కీ॥శే॥ సగళా వెంకటరమణయ్య జ్ఞాపకార్థం సుమారు 300 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ కమిటీ సభ్యులు సి.వి.నాగేశ్వరరావు, గుబ్బా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాసవీ మాత జయంతిని పురస్కరించుకొని మండుతున్న వేసవిలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. వాసవీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సగళా నాని, ఉరిమి నాగేంద్ర, సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో కిరణ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ రేఖా కిరణ్

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో గల కిరణ్ స్కూల్ విద్యార్థులు (ఎస్ఓఎఫ్) సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన (టిఎంఓ) అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్ పరీక్షలో మరియు జాతీయ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో 38 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ముగ్గురు కంచు పతకాలు సాధించారు. విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల పాఠశాల డైరెక్టర్ రేఖా కిరణ్, కరస్పాండెంట్ యోగానంద, ప్రిన్సిపాల్ బిందు పలువురు విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే కష్టపడి చదివి అనేక పతకాలు సాధించడంతో పాటు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే విధంగా ముందుకు పోవాలన్నారు. ఒలంపియాడ్, జాతీయ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో తమ పాఠశాలకు చెందిన 38 విద్యార్థులు బంగారు పతకాలు, ముగ్గురు కంచు పతకాలు సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. మా పాఠశాలలో నిరం తరం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధనలు చేయడం పట్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలిగారని అనంతరం పలువురు ఉపాధ్యాయులను వారు అభినందించారు.

## శివానాయక్‌కు నేషనల్ డా.బీఆర్ అంబేద్కర్ అవార్డు

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:



విశాఖపట్నం జిల్లా పరిషత్ హాలులో ఆదివారం వారాహ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మరియు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వారు ఏర్పాటు చేసిన జాతీయ అవార్డుల కార్యక్రమంలో కడప జిల్లా వైసీపీ వైద్య విభాగం అధ్యక్షులు మరియు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి డా.ఐ.శివానాయక్‌కు నేషనల్ డా.బీఆర్ అంబేద్కర్ అవార్డు అందుకున్నారు. శివా నాయక్ గత 12 సంవత్సరాల నుంచి వైద్య రంగంలో మరియు గిరిజన జాతి కోసం అన్ని విధాలుగా సేవా కార్యక్రమాలు చేయడంతో వారి సేవలను గుర్తించిన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఈ అవార్డును అందించారు. ఈ అవార్డును హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్, రాష్ట్ర వినియోగదారుల కమిషన్ జిల్లా కోర్టు జడ్జి సూర్య భాస్కరం, ట్రస్ట్ ఛైర్మన్ అండ్ ఫౌండర్ డా.ప్రసాద్, మారెల్ల, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు, నగర డిప్యూటీ మేయర్ శ్రీధర్, పలువురు జడ్జీలు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బాబాయ్ కేసు చేదించలేని జగన్

రాష్ట్ర ప్రజలను ఎలా పాలిస్తాడు : ఆర్ఆర్ సోదరుల ఆరోపణ

రాయచోటి, ఏప్రిల్ 30ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి తన సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును చేదించలేని జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను ఎలా పాలిస్తాడని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి లు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వివేకానంద రెడ్డి క్రూర్ హత్యలు సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వారికి శిక్ష పడకపోతే నర అంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోతారు రాష్ట్రంలో ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉండదని అందుకే హత్య కేసులో సూత్రధారులను జాప్యం లేకుండా సి.బి.ఐ కోర్టులో నిలబెట్టాలన్నారు. తాడేపల్లి ప్యాలెస్ అండ లేకుండా ఇన్ని నేరాలు ఘోరాలు చేయడం సాధ్యం కాదని శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చెల్లికి న్యాయం చేయలేని జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏమి మేలు చేస్తారని నిలదీశారు. రాష్ట్ర ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని ఇప్పటికే వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. జగన్ రెడ్డి నరహంతక పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు శరమగీతం పాడతారని ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజలు సిద్ధహస్తులైనట్లు రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించి వైసీపీ ప్రభుత్వాన్ని పతనం చేస్తామని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదరబాషా, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆనంపల్లి రాంప్రసాద్ రెడ్డి, నర్సారెడ్డి, రాష్ట్ర బీసీ సాధికారిక సమితి సభ్యుడు శివ ప్రసాద్ నాయుడు, టిడిపి నాయకులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆర్ఆర్ సోదరులు ఆర్ శ్రీనివాసరెడ్డి ఆర్ రమేష్ కుమార్ రెడ్డిలు జగనాసుర రక్త చరిత్ర బహిరంగం పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకంలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు కు సంబంధించిన దర్యాప్తు ఎలా సాగింది నిందితులు ఎవరు అన్ని రకాల అంశాలను పొందుపరుస్తూ విడుదల చేశారు. ఈ పుస్తకము ద్వారా ఇందులోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు వెళ్లే దానికి తెలుగుదేశం పార్టీ సిద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# గ్రామ, వార్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పెంచలయ్య

**బద్వేలు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా బద్వేలు మండలం తిరువెంగళాపురం పంచాయతీలో పని చేస్తున్న కార్యదర్శి పెంచలయ్యను ఎన్నుకోవడం జరిగింది. నేడు కడపలో జరిగిన ఆంధ్రప్రదేశ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం సమావేశంలో ఏపిజేఈఎఫ్ ఛైర్మెన్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా అసోషియేట్ అధ్యక్షులుగా నాగరాజ, జిల్లా జనరల్ సెక్రటరీగా చంద్రశేఖర్, కోశాధికారిగా రవి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, ఈశ్వరయ్య, పుల్లయ్య యాదవ్, చిరంజీవితో సహా మొత్తం 35 మందితో కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యలపై నిజాయితీ, నిబద్ధతతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా

# మన్‌కీబాత్ కార్యక్రమంలో మాజీ మంత్రి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం వంద ఎపిసోడ్‌లు పూర్తి చేసుకున్న సందర్భంగా జమ్మలమడుగు లోని నానుబాల ఫంక్షన్ హాలు నందు మాజీ మంత్రి మంత్రి వర్యులు, ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల ఆదినారాయణ ఏర్పాటు చేసిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలం, మున్సిపాలిటీ మరియు గ్రామం నుంచి అధ్యక్షులు మండల ఇన్‌ఛార్జిలు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవాసవీమాత జయంతి

**దువ్వూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



దువ్వూరులోని అమ్మవారిశాలలో ఆదివారం శ్రీవాసవీ కాన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతి, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు ఆర్యవైశ్య సభ్యులు వైభవంగా నిర్వహించారు. వాసవీ మాతకు బంగారు గొలుసును తయారు చేయించి అలంకరించడం విశేషం. ఈ కార్యక్రమాల్లో దువ్వూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# వేంపల్లెలో ఘనంగా వాసవి జయంతి వేడుకలు

**వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**



వేంపల్లెలో వెలసిన 118ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు మాట్లాడుతూ ఉదయాన్నే ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాదశర్మ నేతృత్వంలో వాసవిమాతకు అభిషేకం, విశేష పూజలు, అలాగే అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయంలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు వాసవిమాత ఆశీస్సులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు మండల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాం

**ధ్వజారెడ్డి, సాయిలు**

**రైల్వేకోడూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైల్వేకోడూరు మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మౌళిక వసతులను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు రైల్వేకోడూరు ఉప మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు పేర్కొన్నారు. రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజారు నందు పలు వీధిరోడ్లను విజయంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పని చేస్తున్నామని వారిరువురు అన్నారు. రానున్న రోజుల్లో పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డు నందు డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నామని అందుకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. రైల్వేకోడూరు మండలంలో ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో మార్కెట్ రుసుం తీసివేయడంతో వ్యాపారులు, తోపుడు బండ్లు తదితరులు ఎంతో ఉత్సాహంగా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, గతంలో ఏ ప్రభుత్వం చేయని ఈ ఘట్టాన్ని రైల్వేకోడూరు మండలంలో ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ముఖ్యంగా పారిశుద్యానికి, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని వారు అన్నారు. ప్రతి వీధిని శుభ్రంగా ఉంచేందుకు తమ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు, వర్షాకాల ప్రభావ పరిస్థితుల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి పట్ల పలు మౌళిక వసతుల పట్ల చక్కటి అవగాహనతో ప్రజలు కూడా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ధ్వజారెడ్డి, సాయిలు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యంరాజు, సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, రమణారెడ్డి, శివ,రాజారెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

**– యర్రపురెడ్డి శ్రీనివాసులురెడ్డి**



**రాయచోటి టౌన్, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నమయ్య జిల్లా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యర్రపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం తీసుకోబోయే నిర్ణయాలకు అన్నమయ్య జిల్లా ఉద్యోగుల కార్యవర్గం సంపూర్ణ మద్దతు ఉంటుందని శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సవతితల్లి ప్రేమ ప్రదర్శిస్తుందని శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆటో డ్రైవర్ నిజాయితి

**3 లక్షల విలువచేసే బంగారు పోగొట్టుకున్న వారికి అప్పగింత**

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



డబ్బు కోసం పనికిమాలిన పనులు చేయడమే కాకుండా పరాయి సొమ్ము కోసం పాకులాడే నేటితరంలో కూడా ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితిని చాటుకున్నారు. 3లక్షలు విలువ చేసే బంగారు, కొన్ని విలువైన సర్టిఫికెట్లు తన ఆటోలో మరచిపోయిన వారికి పోలీసుల ద్వారా అప్పగించి ఆటోడ్రైవర్ మన్ననలు పొందారు. వివరాల్లోకి వెళితే రాజంపేట పట్టణం విద్యుత్తునగర్‌కు చెందిన టిపి నరసింహారావు హైదరాబాదు నుంచి రాజంపేట పాతబస్టాండులో దిగాడు. ఎపి04వై 0744 నంబరు గల ఆటోలో ఎక్కాడు. తనతోపాటు ఈ బ్యాగుతో ఆటో ఎక్కాడు. ఇంటివద్దకు వెళ్లిన తర్వాత దిగే సమయంలో బ్యాగును మరచిపోయాడు. తర్వాత బ్యాగును చూసిన ఆటో డ్రైవర్ వెలగచర్ల పెంచలయ్య వెంటనే రాజంపేట పోలీసుస్టేషన్‌కు వెళ్లాడు. ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఎఎస్ఐ వర్మకు బ్యాగును అప్పగించారు. విలువైన సర్టిఫికెట్లతో పాటు 3 లక్షలు విలువ చేసే బంగారు నగలు ఉన్నాయి. ఎస్ఐ బాధితుడు నరసింహారావును పిలిపించి బ్యాగును అందజేశారు. పుల్లంపేట మండలం అనాసముద్రం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పెంచలయ్యకు బాధితుడు నగదు రివార్డును అందజేశారు. ఎస్ఐ కూడా అభినందించి రివార్డు అందజేశారు.

# ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి

**చిన్నమండెం, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**



మండలంలోని చిన్నమండెం మండ కేంద్రంలోని ఆర్యవైశ్య ప్రధాన బజారులో వెలసిన కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అమ్మవారి జెండాను ప్రెసిడెంట్ వేణుగోపాల్ శ్రేష్ఠి ఆవిష్కరించారు. ఉదయం అర్చకుడు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన చేశారు. అమ్మవారిచీరను ప్రత్యేకంగా చాక్లెట్లతో అలంకరించారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొన్నారు. అందరికి పూజారి కేసవస్వామి ప్రసాదాలు పంచిపెట్టారు.

# జెఈఈ మెయిన్స్‌లో మెరిసిన గాలివీడు విద్యార్థి

**గాలివీడు, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**



దేశంలోని ప్రతిష్టాత్మకరమైన ఐఐటిలలో ప్రవేశం కోసం నిర్వహించే జెఈఈ మెయిన్స్ ఎంట్రన్స్‌లో గాలివీడు మండల కేంద్రంలోని అరవీటివాండ్లపల్లికు చెందిన వెలిగింటి క్రిష్ణ కిషోర్‌రెడ్డి, కామాక్షమ్మ దంపతుల కుమారుడు అజయ్‌కుమార్‌రెడ్డి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరి 514వ ర్యాంక్ (ఈడబ్ల్యుఎస్ కోటలో 40వ ర్యాంక్) సాధించి ఉత్తమ ర్యాంకర్‌గా నిలవడం జరిగింది. అజయ్‌కుమార్‌రెడ్డి రైతు కుటుంబానికి చెందిన విద్యార్థి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు మదనపల్లి వశిష్ట స్కూల్, ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు గుడివాడ విశ్వభారతి స్కూల్‌లో, ఇంటర్మీడియట్ విజయవాడ గాయత్రి నగర్ శ్రీచైతన్యలో అభ్యసన కొనసాగిస్తూ అద్భుతమైన ఫలితం సాధించడం జరిగింది. విద్యార్థి అద్భుతమైన ఫలితాలు సాధించటంపై వెలిగించి రామరత్నారెడ్డి కటుంబ సభ్యులు సంతోషం వెలిబుచ్చారు. అటు మండలంలో, గాలివీడు గ్రామంలో మిత్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో మంచి కళాశాలలో ఐఐటి పూర్తి చేఇ సొంతూరికి మంచి తీసుకురావాలని కోరారు.

# విద్యతోపాటు క్రమశిక్షణ అలవరచుకోవాలి

**వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**



విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇదే మార్గమని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ ఎఫ్ బాషా అన్నారు. వేంపల్లెలోని ఆ పాఠశాలలోశనివారం ప్రిన్సిపల్ ముబీనా ఆధ్వ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. ప్రకృతి కూడా క్రమశిక్షణ అనుసరిస్తుందన్నారు. అలాగే సమయస్ఫూర్తితో చేసే పనులు ఎప్పుడూ సత్ఫలితాలే ఇస్తాయని తెలిపారు. ఫోన్‌లలో కాలక్షేపం చేయకుండా పుస్తకాలతో కుస్తీ పట్టాలని అలా చేస్తే జ్ఞానం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ వంతు పిల్లలపై శ్రద్ధ చూపుతూ వారికి అండగా నిలవాలన్నారు. ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి చేరాలని, ఒక స్థిరమైన స్థానాన్ని కైవసం చేసుకోవాలని, తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రదర్శనలు, జ్ఞాపకరాలు వీడియో ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృ:దం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాంగోపాల్ భౌతికకాయానికి నివాళులు

**– జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్**

**సిద్దవటం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎస్. రాజంపేట హరిజనవాడలో మృతి చెందిన భావనాసి రాంగోపాల్ భౌతిక కాయాన్ని ఆదివారం రాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్ సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి జనసేన పార్టీ తరుపున తక్షణ సాయంగా రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడెం నాగరాజు, సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి భావనాసి ఓబులయ్య, ఉప సర్పంచ్ హిదయతుల్లా, ఎల్సీ శీను, మునిస్వామి, ఎస్.రాజంపేటకు చెందిన నాగార్జున, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల నాగశేషారెడ్డికి ఘనసన్మానం

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**



రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యుడు కాకర్ల నాగశేషారెడ్డిని పలువురు వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డికి గజమాల ధరింపజేసి దుశ్యాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరికూటి ఓబుల రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పార్టీకి నిబద్ధతగా పనిచేసి తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవడంతో గుర్తించిన ఈ పదవిని కట్టబెట్టిందన్నారు. ఈ సందర్భంగా కాకర్ల నాగశేషారెడ్డి సత్కరించిన వైసిపి నాయకులకు మిత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కడప జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, వైసిపి నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మంత్రి రాక ఒక శుభపరిణామం

**అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి**

**రైల్వేకోడూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలానికి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రాకతో రైతులు ఎంతో సంతృప్తిని చెందారని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. రైతుల కోసం ఆయన చేసిన ప్రకటనలు సంతోషంగా ఉన్నాయని, వ్యవసాయాన్నే నమ్ముకొని ఉన్న రైల్వేకోడూరు రైతులకు చక్కటి భరోసాను మంత్రి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా అనంతరాజుపేటలో ఉద్యాన కళాశాల ప్రాంతం నందు పక్కా బిల్డింగ్‌లను ప్రారంభించి కళాశాలకు అవసరమైన వసతులను కల్పించడంలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి చక్కటి ఫలితాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఇతర నాయకులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటిని పరిశీలించి ఎమ్మెల్యే కొరముట్ల విజ్ఞప్తి మేరకు వ్యవసాయ మార్కెట్‌కమిటిని అభివృద్ధి పథంలో జరిపించేందుకు చర్యలు తీసుకొంటామని మంత్రి తెలపడంతో రైల్వేకోడూరు వ్యవసాయ రైతులకు మార్కెట్‌కమిటి ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని వ్యవసాయ మార్కెట్‌ని అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందని అందుకు మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి కూడా సుముఖంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆదిరెడ్డిని అక్రమ అరెస్ట్ చేశారు

**టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి సమ్మెట శివప్రసాద్**

**నందలూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



రాష్ట్రంలో బిసి నాయకులకు రాజకీయంగా ఎదుర్కోలేక ఆదిరెడ్డి శ్రీనివాసులు, ఆదిరెడ్డి అప్పారావుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం నీతిమాలిన చర్య అని తెలుగుదేశం పార్టీ బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెచ్చుమీరుతున్న వైకాపా అరాచకాలను కప్పిపుచ్చుకోవడానికి అమాయకులైన బిసి నేతలు నాయకులపై అక్రమ కేసులను బనాయించి వారిమీద కక్ష్యసాధింపు చేయడం ప్రస్తుత సైకో ప్రభుత్వానికి సిగ్గుమాలిన చర్య అని వైకాపా అరాచక ప్రభుత్వానికి బుద్దిచెప్పే రోజులు దగ్గరపడినప్పటికి ఈ ప్రభుత్వానికి సిగ్గు రావడంలేదని వారు తీవ్రంగా హెచ్చరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రజాస్వామిక చర్యలను కప్పిపుచ్చుకోవడానికి ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని, వీటన్నింటికి భవిష్యత్తులో తగినమూల్యం చెల్లించుకోక తప్పడంలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న పంచ భూతాలను సర్వనాశనం చేస్తున్నారని, మైనింగ్ రూపంలో వేలకోట్ల అవినీతి సొమ్మును వెనకేసుకొంటున్నారన్నారు. వైన్, ల్యాండ్, శ్యాండ్, మైనింగ్ దేనిని వదలకుంగా కాదేది అవినీతి సంపాదనకు అనర్హమన్నట్లు వ్యవహరిస్తున్నారు. నిరుపేదలకు ఇచ్చే కాలనీల్లో సైతం వేల కోట్ల అవినీతి చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని వారు ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన రాబోయే ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధిచెప్పి ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీలో అధికారంలోకి రావడం తథ్యమని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవం

**చిట్వేలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



భవిష్యత్ కాలజ్ఞాని స్వరూపి బ్రహ్మశ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవం చిట్వేలి మండలం మార్గోపల్లె గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాత, కార్యక్రమ నిర్వాహకులు గ్రామ మాజీ సర్పంచ్ మన్నూరు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మార్గోపల్లె గ్రామంలో 2012న శిష్యుడు సిద్దయ్య భార్య గోవిందమ్మ సమేత శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి ఆలయంను నిర్వహించామన్నారు. ఆనాటి నుంచి ప్రతి యేడాది బ్రహ్మంగారి మఠం నందు జరుగు ఆరాధన ఉత్సవాల సమయంలో ఇక్కడ విశేష పూజలు, అన్నమయ్య కీర్తనల ఆలాపన, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహించడం పరిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పరిధిలోని భక్తులందరూ పెద్దఎత్తున పాల్గొన్నట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

**జమ్మలమడుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అలాగే వారి సమస్యలు విని సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. వాలంటీర్ల పని తీరు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ లీడర్ సింగం సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ బాలమ్మ, ఎంపీటీసీ సింగం లక్ష్మీదేవి, జమ్మలమడుగు రూరల్ సీఐ కొండారెడ్డి, పెద్దముడియం ఎంపీడీవో రమణయ్య, తహసీల్దార్ జ్యోతిరత్నం, ఆర్ఐ భువనేశ్వరి, కేసీ కెనాల్ నీటిపారుదల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, బాషా, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు బానిసవుతున్న యువత

**రామసముద్రం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



అబ్బో..దమ్మరో.. ధమ్.. సరదాగా మొదలెట్టిన సిగరెట్ వ్యసనంలా మారి సిగరెట్ తాగనిదే నిద్రపట్టని స్థాయికి యువత చేరుకుంటున్నారు. ముఖ్యంగా సిగరెట్‌లోని నికోటిన్ రసాయన పదార్థం వాటిని తాగే వారిని బానిలుగా చేస్తుందని వైద్యులు చెబుతూనే ఉన్నారు. సిగరెట్లు అధికంగా వాడట వల్ల క్యాన్సర్, హృద్రోగాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు బారిన పడి మృత్యువాత పడుతున్నారు. అలాగే ప్రతి వస్తువుపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి బిల్లు చెల్లించాలని ప్రత్యేక చట్టాన్ని తెచ్చినా కొంత మంది సిగరెట్ మార్కెట్ విక్రేతలు దొడ్డిదారిన రక రకాల సిగరెట్లు మార్కెట్‌లో ఉంచి, సృష్టించి అతి తక్కువ ధరలకు మార్కెట్‌లో అమ్మివేస్తుండడమే కాకుండా పన్నుల ఎగవేస్తున్నారు. వీటిని తాగి పొగను రింగులు, రింగులు వదలడమే కాకుండా వాటికి బానిసలుగా మారి, అనారోగ్య సమస్యలకు యువత లోనవుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో దూమపానం నిషేదించాలంటూ కోర్టులు ఆదేశించినా అమలు కావడం లేదు. అంతేకాకుండా కొత్తకొత్త రకాలైన సిగరెట్లు మార్కెట్‌ను ముంచేత్తుతున్నాయి సిగరెట్లు తాగి బానిసలై రోగాలబారిన పడుతున్న వారు లక్షల్లో ఉన్నారు. అలాగే నాసిరకం సిగరెట్లు ముంచేతున్నాయి. ఇవి ఒక ప్యాకెట్ ధర రూ.20నుంచి 30లు పలుకుతుండడంతో నాసిరకమైన సిగరెట్లు తాగుతూ యువత బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు తీర్పు ఇస్తూ సిగరెట్ పెట్టెలపై పెద్ద పెద్ద అక్షరాలతో పొగాకు తాగడం వల్ల ఆరోగ్యానికి హానికరం అంటూ ముద్రించి వ్యాపారాలు సాగించవచ్చనని తీర్పు వెలువడించింది. ఇదే అదునుగా ప్రభుత్వ అనుమతి తీసుకొన్న సిగరెట్ కంపెనీలు తమ ఉత్పత్తుల విక్రయాలను వ్యాపారాలను జోరుగా కొనసాగిస్తున్నాయి. అలాగే హోటల్స్, సినిమాహాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్టాండు, కూడలి ప్రాంతాలు, ఆర్టీసి బస్టాండు, సిగరెట్లు తాగితే జరిమాన విధిస్తామని చెప్పుతున్నప్పటికి ఎక్కడ ఎలాంటి నిబంధనలు అమలు కావడం లేదు. దీంతో నాసిరకం సిగరెట్లు తాగుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.

# వీరబ్రహ్మం గుడిలో ప్రత్యేక పూజలు

**దువ్వూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



దువ్వూరులోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సజీవ సమాధి పవిత్ర సుధినం సందర్భంగా బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# పశువర్ధక శాఖ సహాయక నూతన జిల్లా అధ్యక్షునిగా గణేష్ యాదవ్ ఏక్రగీవం

**రామాపురం, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**

రామాపురం మండలంలోని గువ్వలచెరువు గోపగుడిపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో పశుసంవర్ధక శాఖ సహాయకుడిగా పనిచేస్తున్న సెల్లు గణేష్ యాదవ్‌కు అన్నమయ్య జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శాఖలో పనిచేస్తూ పశువులకు మెరుగైన వైద్యం అందించినందుకు ఇటు ప్రభుత్వ అధికారులు, అటు సహాయ సిబ్బంది తన సహకారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి సహాయకుల అందరికీ జిల్లా స్థాయిలో సిబ్బందికి ఏ సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ మన ఉద్యోగ బాధ్యత మనం పాటించాలని అధికారులు చెప్పేంతవరకు దాని నిర్లక్ష్యం చేయకుండా వారు ఏం చేస్తారో వెంటనే దాని పరిష్కారం చేసేందుకు మనం పనిచేయాలన్నారు. సహోదరులు అందరు నన్ను నూతనంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకునేందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నిస్వార్థంగా సేవచేసే వారికి సమాజం విలువనిస్తుంది

**– మాజీ న్యాయమూర్తి రెడ్డికుమార్**



**రాయచోటి, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో నిస్వార్థంగా సేవచేసే వారికి ప్రజలు విలువనిస్తారని స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ మాజీ న్యాయమూర్తి రెడ్డికుమార్ అన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం 2023 సంవత్సర మానవత సంస్థ డైరిని మాజీ న్యాయమూర్తి రెడ్డికుమార్ ఆవిష్కరించారు. నిస్వార్థంగా సేవ చేసే వారికి సమాజంలో ఎప్పటికి గౌరవ ప్రదమైనటువంటి విలువ ఉంటుందన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ప్రతిభా జూనియర్ కళాశాల నందు రాయచోటి మానవత శాఖ ఉపాధ్యక్షులు సంచిపటల ఖాదర్‌బాషా, ఛైర్మెన్ అరమాటి శివగంగిరెడ్డి అధ్యక్షతన మానవత స్వచ్ఛంద నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత గౌరవ సలహాదారుడు వెంకటరమణ, జిల్లా డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ వెంక్రటామిరెడ్డి, మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవాసవి మాత జయంతి

**చిట్వేలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



శ్రీకన్యకాపరమేశ్వరి వాసవిమాత జయంతి సందర్భంగా చిట్వేలిలోని అమ్మవారిశాల నందు జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలను, అలంకారాలను చేపట్టారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ప్రధాన వీధుల్లో అమ్మవారికి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు కామిశెట్టి సుబ్రమణ్యం, టివి సుబ్రమణ్యం, కర్ణాటక సుబ్రమణ్యం, నూతి సత్యం, కోట సుధాకర్, తాళ్లపాక రాజా, కామిశెట్టి సుమన్ పాల్గొన్నారు.

# ఉచిత వేసవి యోగా శిక్షణా శిబిరం

**గాలివీడు, ఏప్రిల్ 30ప్రభాతవార్త:**

గాలివీడు ఆలయానికి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్థానిక రవిచంద్ర స్కూల్ నందు మే 3వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6.30 గంటల నుండి 7.30 వరకు నిర్వహించబడును. ఈ శిక్షణా తరగతులను జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి నందు సుశిక్షితులైన యోగామాస్టర్ శ్రీ నందిమండలం ఆంజనేయులుచే ఉచిత శిక్షణా శిబిరం నిర్వహించబడుతున్నది. ఈ సందర్భంగా యోగా మాస్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటలను దృష్టిలో ఉంచుకొని భావి ఆరోగ్య అవసరానికి యోగా ఒక నివారణ ఔషధంగా ఉపయోగపడుతుందని అంతటి చక్కటి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత యోగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు గాను కేవలం రూ.100 ప్రవేశ రుసుంతో ఆసక్తి కలిగిన వారు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. మరింత సమాచారం కొరకు 6300488481, 9964005134, 6304665404 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు

# భువనగిరిపల్లె కొండపై ఈనెల 3 నుంచి బ్రహ్మోత్సవాలు

**4న నృశింహ జయంతి : 6న కళ్యాణోత్సవం**



**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన రాజంపేట పట్టణం భువనగిరిపల్లె లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 3 నుంచి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు మన్నేరు లక్ష్మీనరసయ్య, కావేరిగారి వెంకటరమణ, కంబాయిగారి సుబ్బనరసింహులు, పూల హరి ప్రసాద్, నామాల రాజశేఖర్, కొమ్మూరు సుబ్బనరసయ్యలు తెలిపారు. వేలాది మంది తరలివచ్చే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ఇప్పటికే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పనులు పూర్తి కావచ్చాయి. కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఇది. 600 సంవత్సరాల కిందట కొండపైన వేపచెట్టు కింద స్వామివారి పాదాలు ఉండేవి. అక్కడ ఒక సాధువు వచ్చి పూజ నిర్వహిస్తుండేవారు. కొండకింద ఉన్న భువనగిరిపల్లె ప్రజలు పశువులు మేపుకొనేందుకు కొండపైకి వెళ్లగా అక్కడ ఒక సాధువు వారిని పిలిచి ఇక్కడ శ్రీ మహావిష్ణువు స్వరూపుడైన లక్ష్మీనరసింహస్వామి పాదములు ఉన్నవని చెప్పారు. ఇక్కడ పూజలు నిర్వహిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని సాధువు చెప్పడం, అక్కడే ఆలయం నిర్మించడం జరిగింది. ప్రతియేటా పెంచలకోనతో పాటు ఇక్కడ కూడ వైశాఖమాసం త్రయోదశి పర్వదినం నుంచి బ్రహ్మోత్సవాలు ఇక్కడ ప్రారంభమవుతాయి. మరుసటిరోజు అంటే 4న వైశాఖ శుద్ధ చతుర్ధశినాడే నృశింహ జయంతి కూడ నిర్వహిస్తారు. రాత్రి హనుమంతసేవలో స్వామి దర్శనమిస్తారు. 5న గరుడసేవ జరుగుతుంది. 6న స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. రాత్రి గజవాహనంపై కళ్యాణ సమేతుడైన లక్ష్మీనరసింహస్వామి భక్తులకు దర్శనమిస్తారు. 7న ఉదయం వసంత సేవ, రాత్రి ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ప్రతిరోజు బ్రహ్మోత్సవాల సందర్భంగా మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ ధర్మకర్తలు పేర్కొన్నారు.